గణపురం : మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములుగు రూరల్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు

మహదేవపూర్ : మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహాత్మా.. కాంగ్రెస్ బుద్ధి మార్చు

- **14 నెలల పాలనలో అన్నీ అబద్ధాలే..**
- **420 హామీలపై గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నేతల వినతి**

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములుగు రూరల్/ గణపురం/ భూపాలపల్లి రూరల్/ మహదేవపూర్/ ఏటూరునాగారం/మంగపేట/ గోవిందరావుపేట/ వెంకటాపురం (నూగూరు)/ కన్నాయిగూడెం, జనవరి 30 : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన ప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయక పోగా, సీఎం రేవంత్‌రెడ్డి అన్నీ అబద్దాలు, అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని బీఆర్ఎస్ నేతలు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గురువారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అంజేశారు. అనంతరం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను ప్రగతి పథంలో నడిపించారన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతులకు రేవంత్ సర్కార్ వరుస వెన్నపోట్లు పొడుస్తుందని ఆరోపించారు. దశాబ్దాల పాటు దగా పడిన తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకొని విలవిలలాడుతున్న తరుణంలో అసమర్థ సీఎంకు తెలివిని ఇవ్వాలని గాంధీజీని వేడుకున్నట్లు నేతలు తెలిపారు. ములుగు జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. గణపురం మండలం చెల్పూర్ జంక్షన్‌లో గాంధీ విగ్రహానికి వినతి పత్ర ఇచ్చి నేతలు నినాదాలు చేశారు. పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, గ్రామ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, పెంచాల రవీందర్, ఉప సర్పంచ్ రజియా, సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాస్ రావు, హన్మంతరావు, కోల రవి, దాసరి సంపత్, సూరనేని హరి నారాయణ రావు, పొన్నం రమేశ్, అంజద్, బొట్ల స్వామి, రాంనర్సింహారావు, కర్ణసాగర్, చీటి కృష్ణ, ఈర్ల రాజకుమార్, సుధాకర్, నారాయణ, హఫీజ్ పాల్గొన్నారు. భూపాలపల్లి పట్టణంలోని సుభాశ్‌కాలనీలోని జాతిపిత విగ్రహానికి బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో నేతలు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, కో- ఆప్షన్ మెంబర్స్, అర్బన్ పార్టీ నాయకులు, యువజన, గండ్ర యువసేన నాయకులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం అందజేసి కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎడపల్లి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, టౌన్ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, టౌన్ యూత్ అధ్యక్షుడు రెవెళ్లి రాజశేఖర్, నాయకులు తలారి గట్టయ్య, రమేశ్, మల్లేశ్, రమేశ్ పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంలోని బొడ్రాయి సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు గురువారం పూల మాల వేసి రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఖాజాపాషా, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, దన్నపునేని కిరణ్, సప్పిడి రాంనర్సయ్య, రాజేశ్, గండపెల్లి నర్సయ్య, జాడి భోజారావు, మెరుగు వెంకటేశ్వర్లు, పర్వతాల ఎల్లయ్య, పర్వతాల కుమారస్వామి, చిప్ప నాగరాజు, చిరుత శ్రీకాంత్, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కం శ్రీనివాస్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో గంపోనిగూడెం క్రాస్ వద్ద నిరసన తెలిపి, గాంధీ చిత్ర పటానికి వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, పబ్బోజు సత్యనారాయణచారి, కూర్బన్ అలీ, కొమరం ధనలక్ష్మి, గోస్కుల లక్ష్మి, కాటూరి సుగుణ, అనురాధ, అచ్చ సత్యనారాయణ, సిద్ధం శెట్టి లక్ష్మణ్‌రావు, సింగరిబోయిన నర్సయ్య, శ్రీనివాస్‌చారి, పగడాల వెంకట్‌రెడ్డి, రవీందర్, తిరుపతి, శంకర్, నిమ్మగడ్డ ప్రవీణ్, హుస్సేన్, అయూబ్, బుట్టో, అన్వర్, పంజాల సత్యం, శ్రీను, వెంకన్న, భిక్షపతి, సోమయ్య, వెంకటేశ్వర్లు, చందర్‌రావు, శ్రీను, రమణ, శ్రీనివాస్, పుల్లారావు, మునిగాల సాంబులు, రాంబాబు, సందీప్, ప్రశాంత్, ప్రసాద్, సారయ్య, ఆది, సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య, గుడివాడ శ్రీహరి, పూజారి సతీశ్, మునిగాల నరేశ్, బియ్యని శ్రీను పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలకేంద్రంలో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్యా జంపన్న ఆధ్వర్యంలో 420 హామీల పుస్తకాన్ని ఆవిష్కరించి గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహానాయక్, మాజీ ఎంపీటీసీ స్వరూప, శ్రీనివాస్‌రావు, నాయకులు గట్టయ్య, దేవానాయక్, హేమాద్రి, చందూలాల్, శ్రీనివాస్, మోహన్, మల్లేశ్‌గౌడ్, ఫక్రుద్దీన్, శ్యామ్, రమేశ్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలకేంద్రంలోని వేప చెట్టు సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, నాయకులు గుడపర్తి నర్సింహామూర్తి, వేల్పూరి లక్ష్మీ నారాయణ, డర్రా దామోదర్, జాగరా శివాజీ, శాంతమూర్తి, పూజారి ఆదిలక్ష్మి, గడ్డం వివేక్, తుర్సం సూరిబాబు పాల్గొన్నారు. కన్నాయిగూడెంలో కావిరి చిన్నికృష్ణ, పూజరి కిశోర్, మఠం వెంకటేశ్, ఆలం ప్రభాకర్, చిలుముల రాంబాబు, శ్రీనివాస్, నారాయణ, నాగమల్లయ్య, అలం శారద, రాంబాబు, కావిరి సాధన, సంతోష్, జగన్, వెంకటయ్య, సుధాకర్, సత్యం, యూత్ అధ్యక్షుడు నెరెడ్ల అశోక్, నర్సింగరావు, శ్రీరామ్, ప్రవీణ్, రవీందర్, రాజబాబు, గణేశ్, రామారావు, సుమన్, వెంకన్న, మహేశ్, సందీప్, లక్ష్మీపతి, ఐలయ్య, యూసుఫ్, బక్కయ్య, సోషల్ మీడియా వారియర్స్ దుర్గం రాజేశ్, కావిరి అంజన్‌రావు, బీఆర్ఎస్వీ నాయకుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : గాంధీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగపేట : మండలకేంద్రంలోని గాంధీ చిత్ర పటానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గోవిందరావుపేట:420హామీల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు జంపన్న, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి

వెంకటాపురం(నూగూరు) : గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం, జనవరి 30: మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. చెల్పూర్ గ్రామానికి చెందిన చిట్టిరెడ్డి రాజిరెడ్డి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, బొడిగె చంద్రమౌళి సతీమణి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల చిత్రపటాల వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు మేకల రజిత, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, మాజీ ఉప సర్పంచ్ రజియా, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామిగౌడ్, పెంచాల రవీందర్, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాస్‌రావు, బొట్ల స్వామి, హన్మంతరావు, కోల రవి, దాసరి సంపత్, సూరినేని హరినారాయణ రావు, నాయకులు పొన్నం రమేశ్, అంజద్, రాంనర్సింహారావు, కర్ణసాగర్, చీటి కృష్ణ, ఈర్ల రాజకుమార్, సుధాకర్, నారాయణ, హఫీజ్ పాల్గొన్నారు.

కుష్టు రహిత జిల్లాగా మార్చాలి

- **ములుగు డీఎంహెచ్‌వో గోపాల్‌రావు**
- **కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ**

ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ములుగురూరల్/ఏటూరునాగారం/వాజేడు/గణపురం/మొగుళ్లపల్లి, జనవరి 30 : ములుగు జిల్లాను కుష్టు రహితంగా మార్చాలని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. గురువారం లెప్రసీ డే సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. మహాత్మా గాంధీ కుష్టు వ్యాధిగస్తులకు చేసిన సేవలకు గుర్తుగా ఆయన వర్ధంతి రోజున వ్యాధి నివారణ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఇంటింటిని సందర్శించి వ్యాధి నివారణకు ఆశ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డెమో సంపత్, డీపీఎంవో సాంబయ్య, సాంజీవరావు, పర్యవేక్షకులు దేవేందర్, నిర్మలా, మేరీ, దేవమ్మ, కమల పుష్పకుమారి, రాయినిగూడెం సిబ్బంది ఉన్నారు. ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లిలో కన్నాయిగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి అభినవ్, ఆస్పిరేషన్ బ్లాక్ కో ఆర్డినేటర్ రవీష్, హెల్త్ సూపర్‌వైజర్ రమణ కుమారి, హెచ్ఎం నాగేశ్వర్‌రావు, వైద్యసిబ్బంది భాస్కర్‌రావు, లక్ష్మీనారాయణ, సమ్మక్క, పుణ్యవతి, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వాజేడు మండలకేంద్రంలో వైద్యాధికారులు కొమరం మహేందర్, మధుకర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో విజయ, హెల్త్‌సూపర్‌వైజర్లు కోటిరెడ్డి, వెంకటరమణ, డీపీఎంవో సత్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. గణపురం మండలంలోని చెల్పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో లెప్రసీ వైద్యురాలు డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి పీహెచ్ఎన్ కృష్ణవేణి, శ్రీనివాస్, సూపర్‌వైజర్ పరమేశ్వర్, గోపి, సతీశ్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కుష్టు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డా. పీ నాగరాణి, లెప్రసీ నోడల్ పర్సన్ భిక్షపతి, సూపర్‌వైజర్ సునీత, జమున, ఏఎన్ఎం ఆర్ సునీత, ఎం శ్రీలత, శబిదాబేగం, ఆశలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో సబ్ కలెక్టర్ సమావేశం

మహదేవపూర్ (కాళేశ్వరం), జనవరి 30 : కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక రహదారుల నిర్మాణాలు చేపట్టేందుకు గురువారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తహసీల్ కార్యాలయంలో రైతులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గోదావరి ప్రధాన ఘాట్ నుంచి వీఐపీ ఘాట్ వరకు సుమారు 30 ఫీట్ల వెడల్పు, 820 ఫీట్ల పొడవు రహదారి , గోదావరి తీరానికే వెళ్లే మరో రహదారిని భక్తుల సౌకర్యార్థం తాత్కాలికంగా చేపట్టేందుకు అవసరమైన భూమిని లీజ్‌కు తీసుకునేందుకు రైతులతో చర్చించారు. దీనిపై పలువురు రైతులు తమకు తగివిధంగా ధర చెల్లించాలని సబ్ కల్టెకర్‌ను కోరారు. సమావేశంలో తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, డీటీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

భూపాలపల్లి రూరల్, జనవరి 30 : భూపాలపల్లి పట్టణంలోని కాసీంపల్లి గ్రామానికి చెందిన కందుల సురేశ్ హత్య కేసులో నిందుతుడిని అరెస్టు చేసినట్లు సీఐ నరేశ్‌కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం సీఐ వివరాలు వెల్లడించారు. కందుల సురేశ్ (37) సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తల్లి కందుల సుగుణ ఫిర్యాదు చేసింది. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు చెప్పారు. కాగా, బుధవారం మృతుడి భార్య కందుల స్వప్న పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయిందని, భర్త సురేశ్ తన వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని 26న రాత్రి తినే ఆహారంలో విష పదార్థం ఇచ్చినట్లు తెలిపింది. ఆ తర్వాత ముఖంపై బొంతతో అదిమి హత్యచేసినట్లు అంగీకరించింది. నిందితురాలిని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు. అనంతరం దర్యాప్తులో కందుల స్వప్నతో వివాహేతర సంబంధం ఉన్న జవహర్ నగర్ కాలనీకి చెందిన కుంట్ల స్వామిని ఆర్‌టీసీ బస్టాండ్ వద్ద అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. పథకం ప్రకారమే సురేశ్ తినే ఆహారంలో విష పదార్థం కలిపేందుకు స్వప్నకు సహకరించినట్లు నేరం ఒప్పుకున్నాడు. దీంతో వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

సరస్వతి పుష్కరాల పనుల్లో నాణ్యతాలోపం

మహదేవపూర్ (కాళేశ్వరం), జనవరి 30 : కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ రాజగోపురం ముందు భాగంలో పాత సీసీ రోడ్డును తొలగించి భక్తుల సౌకర్యార్థం రూ.50 లక్షలతో మెట్ల మార్గం నిర్మిస్తున్నారు. ఉన్నాతాధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు ప్లాన్ ప్రకారం చేయాల్సిన పనుల్లో కొలతలో తప్పులు జరుగగా, ప్రస్తుతం వేసిన బెడ్‌ను కొలతల ప్రకారం సరి చేయాలని కాంట్రాక్టర్‌కు అధికారులు సూచించినట్లు తెలిసింది. కాగా, కొంత మేర మాత్రమే బెడ్ తొలగించి మిగతా పనులు యధాథతంగా కొసాగిస్తున్నట్లు సమాచారం. అలా జరిగితే కొలతల్లో భారీగా తేడాలు వచ్చే అవకాశాలున్నాయి. దీనిపై జిల్లా ఉన్నాతాధికారులు స్పందించి పనుల్లో నాణ్యత ప్రమాణాలతో పాటు ప్లాన్ ప్రకారం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొలతల్లో తేడా ఉండడంతో తొలగిస్తున్న సీసీ రోడ్డు , ఆలయ రాజగోపురం మెట్ల మార్గం వద్ద జరుగుతున్న పనులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **JANIMIYA MOHAMMAD** S/o **MOHAMMAD SAHEB HUSSAIN,** Age: 38, Occu : Coolie, R/o, H.No. 5-7-113, Lashkar Bazar, Near Gayatri Bank, Hanumakonda Mdl, Hanumakonda Dist. T.G. Changed my daughter name as **GOUSIYAA MOHAMMAD** instead of **MOHAMMAD GOUSIYAA** for all purposes.

CHANGE OF NAME

*I, FAZULATH BEGUM (Old Name) R/o. H.No. 14-8-101, Nizampura, Charbouli, Warangal City & Dist-506002. Telangana State, have Changed my name from FAZULATH BEGUM to **FAZEELATH FATHIMA** (New Name) W/o.**MUZAFFAR HUSSAIN K.**

NTW-6548

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

పతకాలు సాధించడం
అభినందనీయం
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్/ కృష్ణకాలనీ, జనవరి 30 : జాతీయ స్థాయి సైకిల్ పోటీల్లో జిల్లా విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పాట్నాలో జరిగిన జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొని విజయం సాధించి భూపాలపల్లికి తిరిగి వచ్చిన కందికట్ల వైష్ణవి, ఈరవేణి అంజలి, ఎండీ రుజ్దానైమా, గన్నంపల్లి హాసిని ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో గురువారం శాలువాలు కప్పి, మెమెంటోలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు సైతం జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలని సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొని, గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. భూపాలపల్లి జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఎంపీడీవో మహ్మద్ ఇక్బాల్ హుస్సేన్ ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఎంపీడీవో దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పెద్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ కూస మమత, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, జిల్లా స్పోర్ట్స్ అధికారి చిర్ర రఘు, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ చాగంటి ఆనంద్, కోశాధికారి సాంబరాజు, అధికారులు పాల్గొన్నారు.

గాంధీ సేవలు మరువలేనివి

ములుగు రూరల్ : నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు

ములుగురూరల్/గోవిందరావుపేట/కాటారం/మహదేవపూర్/ఏటూరునాగారం/మల్హార్/ భూపాలపల్లి రూరల్, జనవరి 30 : అహింస, సత్యం సిద్ధాంతాలతో తెల్లదొరల నుంచి భారత మాత సంకెళ్లను తెంచిన గాంధీజీ సేవలు మరువలేనివని వక్తలు అన్నారు. మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సాధనలో ఆయన సేవలను కొనియాడారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య మహా సభ ఆధ్వర్యంలో నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేశ్, మండల అధ్యక్షుడు కొమురవెల్లి సతీశ్‌కుమార్, బీజేపీ జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్‌కుమార్, సభ్యులు గర్రెపల్లి దేవేందర్, గంప సృజన్ కుమార్ పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలంలోనిచల్వాయిలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ, నాయకులు జెట్టి సోమయ్య, శ్రీకాంత్, ప్రకాశ్, నాగలక్ష్మీ పాల్గొని నివాళులర్పించారు. కాటారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం గురువారం వేర్వేరుగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి ఎస్సై అభినవ్, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆర్య వైశ్యసంఘం జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్, మద్ది లక్ష్మీనర్సింహామూర్తి, మనోహర్, కలికోట శ్రీనివాస్, చంద్రమౌళి, మహేశ్, రవీందర్, రమేశ్, ప్రకాశ్, అశోక్, అంజయ్య, నగేశ్ పాల్గొన్నారు. మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రపల్కల ప్రసాద్, అధ్యాపకులు పిన్నయ్య, అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఏటూరునాగారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు వెంకటయ్య, నవీన్, జ్యోతి, ఫాతిమా, సంపత్, మున్నీ, జీవవేణి, భాస్కర్, శేఖర్, సుమలత పాల్గొన్నారు. మల్హార్ మండలంలోని తాడిచర్ల గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు రేపాల ధనుంజయ, హరీశ్, కుక్కడపు అశోక్, వెంకన్న, ఎల్గూరి శ్రీనివాస్, రాజు, నాగరాజు, రమేశ్ పాల్గొన్నారు. భూపాలపల్లి జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్‌వోటు జీఎం కవీంద్ర, ఏజీఎం జ్యోతి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, ఏరియా పర్చేస్ అధికారి ప్రదీప్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతీ, ఇతర అధికారులు, జీఎం ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ములుగురూరల్, జనవరి 30 : వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తన కార్యాలయ సమావేశ మందిరంలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్‌వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీహెచ్‌సీలో అబార్షన్లు ఎక్కువ సంఖ్యలో నమోదైతే వాటిపై సమీక్షించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గర్భిణుల నమోదును, పీహెచ్‌సీలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్‌కుమార్, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్

కృష్ణకాలనీ, జనవరి 30 : భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బిర్రు శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేసిన రాజేశ్వర్ వరంగల్ మహా నగర పాలక సంస్థకు బదిలీ అయ్యారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ ప్రత్యేకాధికారి, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

వెంకటాపూర్, జనవరి 30 : మద్యం సేవించి వాహనాలు పడపొద్ద